జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
భద్రాద్రి కొత్తగూడెం
బుధవారం | 18 | డిసెంబర్ | 2024 ◆ పేజీలు : 9

# దామరచర్ల లో జన సురక్ష క్యాంప్

జీవనజ్యోతి భీమా ప్రతి ఒక్కరూ చేయించుకోవాలి: డాక్టర్ ఎంపీ తంగిరాల అడిషనల్ సెక్రటరీ
జీవిత భీమా ప్రతి ఒక్కరికి అవసరం: కలెక్టర్ జితేష్ వి పాటిల్



2లో...





# ముమ్మరంగా.. ముక్కోటి పనులు

2లో..

రూ.60 లక్షల నిధులతో భక్తులకు సౌకర్యాలు


ఈ నెల 31 నుంచి వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలు

ఆన్లైన్ లో సెక్టార్ టికెట్ల విక్రయాలు ప్రారంభం

గోడ పత్రికలు ఆవిష్కరించిన దేవాదాయ శాఖ మంత్రి



# ప్రాణాలు తీస్తున్న... పబ్ జీ





భద్రాద్రి లో యువకుడు మృతి

2లో...

# వణికిస్తున్న చలి

### భద్రాద్రిలో పెరిగిన చలి తీవ్రత

**భద్రాచలం, డిసెంబర్ 17, (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం ఏజెన్సీ లో చలి పులి వణికి స్తోంది. ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పడిపోవ డంతో జనం ఇబ్బందిపడుతున్నారు. భద్రాచలం మన్యం అంతటా ఇదే పరిస్థితి నెలకొంది. చలి పెరిగి పోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లలు, అస్తమా పేషెంట్లు చలితీవ్రతతో అవస్థలు ఎదుర్కొంటు న్నారు. మొన్నటి దాకా తుపాన్ ప్రభా వంతో చలి తగ్గి కాస్త

మిగతా 2లో...



# గుత్తి కోయ కుటుంబాలకు అండగా ఉంటాం

## జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**గుండాల /డిసెంబర్ 14, (ప్రజా జ్యోతి ):**

ఏజెన్సీలో నివసిస్తున్న గుత్తి కోయ కుటుం బాలకు అండగా ఉంటామని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. మంగళవారం గుండాల పోలీస్ స్టేషన్ పరిధిలోని అడవి రామారం గుత్తి కోయ కుటుంబాల కు ప్లానింగ్ హీనింగ్ పౌండేషన్ సహకా రంతో గుండాల పోలీసులు ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరై ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిం చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మావోయిస్టుల లకు సహక రించవద్దని గ్రామంలోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చిన వెంటనే పోలీసులకు తెలి యజేయాలని అన్నారు. గ్రామంలో ఏ సమ స్యలున్న తమ

మిగతా 2లో...



## ప్రాణాలు తీస్తున్న పబ్‌జీ

*భద్రాచలం,డిసెంబర్ 17,(ప్రజాజ్యోతి ):*

ఆన్‌లైన్ గేమ్ పబ్ జీ ని మనదేశంలో నిషేధించిన విషయం తెలిసిందే. అయినప్పటికీ ఈ గేమ్ యువతను నీడలా వెంటాడుతూనే ఉంది. పలు ఇతర సర్వర్ల ద్వారా యువత దొంగచాటుగా ఈ గేమ్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటాన్నారు. తాజాగా యువకుడు పబ్ జీ గేమ్‌కు బానిసై గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ గేమ్ ముఖ్యంగా 'పబ్ జీ' యువతను చెడగొడుతోంది. వారి జీవితాలను నాశనం చేస్తోంది. చివరకు ప్రాణాలను తీసుకొనేలా ప్రేరేపిస్తున్నది. భద్రాచలంలోని శాంతినగర్ లో నివాసం ఉంటున్న కట్ట పవన్ ప్రదీప్ అనే యువకుడు పబ్జీకి బానిసయ్యాడు. తల్లి ఎన్నిసార్లు చెప్పిన మార్పు రాకపోవడంతో .... తల్లి మందలించి ఫోన్ లాక్కోవడంతో పబ్ జీకి దూరమవుతానే మోనన్న బెంగతో ఈ యువకుడు ఇంట్లోనుండి పారిపోయి గోదావరిలో మునిగి ప్రాణాలు తీసుకున్నాడు. పబ్ జీ గేమ్ నిజానికి దక్షిణ కొరియాకు చెందిన వీడియో గేమ్. గూగుల్ ప్లేస్టోర్ లో ఈ గేమ్ అందుబాటులో ఉంటుంది. ఈ గేమ్ ను లక్షల మంది డౌన్ లోడ్ చేసుకున్నారు. అయితే జాయిన్ అయ్యేవాళ్లు మాత్రం 100 మందితో ఓ గ్రూప్ ను ఏర్పాటు చేసుకోవాలి.. లేదా గ్రూప్ లో జాయిన అవ్వాలి. ఇలా గ్రూప్ లోకి జాయిన్ అయ్యాక.. మన గ్రూప్ లో 100 మంది తప్ప మిగతా వారంతా శత్రువులే. వారిని చంపుకుంటూ వెళ్లడమే ఈగేమ్. ఈగేమ్ ఒక యుద్ధక్షేత్రాన్ని తలపిస్తుంది. ఆటగాడు చనిపోతే గేమ్ అయిపోనట్లే లెక్క. యుద్ధంలో ఉపయోగించే తుపాకులు, బాంబులతో పాటు శత్రువులకు చిక్కకుండా దాక్కునేందుకు బంకర్లు, గాయపడితే వైద్యం పొందేందుకు మెడికల్ కిట్ వంటివి ఇందులో ఉంటాయి. అందుకే ఎలాగైనా గెలవాలనే కసితో ఈ ఆటలో చనిపోయిన ప్రతిసారీ తిరిగి గేమ్ లో ప్రవేశించాలనుకుంటారు. ప్రపంచ వ్యాప్తంగా పబ్ జీ ఆడేవాళ్లు సుమారు 20కోట్ల మంది వరకు ఉన్నట్లు అంచనా. దీనికి అలవాటు పడిన వారు చదువులో పూర్తిగా వెనుకబడుతున్నారని, నిద్రలేమి, కంటి సమస్యలతో బాధపడుతున్నారని వైద్యులు వెల్లడిస్తున్నారు. ఎప్పటికైనా తల్లితండ్రులు వారి పిల్లలు ఏం చేస్తున్నారో గమనించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు అభిప్రాయపడుతున్నారు

## వణికిస్తున్న చలి







(మొదటి పేజీ తరువాయి...)

రిలీఫ్ అయిన ప్రజలు.. రెండు, మూడు రోజుల నుంచి తిరిగి ఉష్ణోగ్రతలు పడిపోతుండడంతో ఇబ్బందిపడుతున్నారు. ఉదయమే వ్యవసాయ పనులకు వెళ్లే వారితోపాటు ఇతర పనులకు బయటికి వెళ్లేవారు చలితో వణుకుతున్నారు. సాయంత్రం 5 గంటలకే చలి తీవ్రత పెరగడంతో పొద్దున, సాయంత్రం పలు కాలనీలలో చలిమంటలు కాచుకుంటూ చలినుంచి ఉపశమనం పొందుతున్నారు.. ఉదయం 9 గంటలవరకు మంచు కురుస్తూండడంతో వాహనదారులు ,స్కూల్ కి వెళ్లే విద్యార్థులకు దారి కనపడక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు, అదే విధంగా స్థానిక బ్రిడ్జి సెంటర్ నందు ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్ట్ నందు ఇదే చలిలో విధులను నిర్వహించారు .శీతల గాలులు వీస్తు న్నాయి. ఎండ వచ్చినా చలి తీవ్రత తగ్గడం లేదు.

# ముక్కోటి పనులు ముమ్మరం





*భద్రాచలం,డిసెంబర్ 17,(ప్రజాజ్యోతి ):*

భూలోక వైకుంఠంగా భావించే భద్రాచలంలో ముక్కోటి ఏకాదశి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. దక్షిణ అయోధ్యగా విరాజిల్లుతున్న శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రీరామ నవమితో పాటు ఈ వేడుకలను కూడా ప్రధాన ఉత్సవాలుగా భావిస్తారు. ఈ నెల 31 నుంచి, అధ్యయ నోత్సవాలు ప్రారంభం కానుండగా జనవరి 9 వరకు పగటి పూట జరిగే (పగల్పత్తు) సేవలు జరుపుతారు. జనవరి 10 నుంచి 20 వరకు రాత్రి పూట జరిగే (రాపత్తు) సేవలు, 21 నుంచి 23 వరకు విలాసోత్స వాలు నిర్వహించనున్నారు. భద్రాచలం దేవస్థానం లో మాత్రమే ప్రత్యేకంగా జరిగే విశ్వరూప సేవ జనవరి 26న నిర్వహించనున్నారు. కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఇప్పటికే సమీక్ష సమావేశం నిర్వహించి ఏర్పా ట్లపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. దీంతో అధికారులు పనులను వేగవంతం చేసారు కాగా ముక్కోటి ఉత్సవాల నేపథ్యంలో ఈ నెల 31 నుంచి జనవరి 10 వరకు బేడా మండపంలో స్వామివారి నిత్యకల్యాణాలు రద్దు చేయనున్నారు. ముక్కోటి ఉత్సవాలను అంగరంగ వైభవోపేతంగా నిర్వహించేందుకు దేవస్థానం అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఉత్సవ ఏర్పాట్లపై ఈఓ ఎల్.రమాదేవి దృష్టి సారించారు. రూ.52,59,170 నిధు లకు సంబంధించిన పనులకు కాంట్రాక్టర్లకు టెండర్లు కేటాయించారు. ఆలయం, పర్ణశాల, గోదావరి ఘాట్ల వద్ద పెయింట్ పనులు, గోపురం, నిత్యక ల్యాణ మండపం, వైకుంఠ ద్వారం, గోశాలలకు పంచ రంగులు, చలువ పందిళ్ల నిర్మాణం, భద్రాచలం లో మూడు వైపులా స్వాగత ద్వారాలు, పూల డెకరేషన్ తదితర పనులు ఇందులో ఉన్నాయి. వీటిలో పంచరంగుల పనులు ఇప్పటికే ప్రారంభం కాగా, ఇతర పనులు ప్రారంభం కావాల్సి ఉంది. తెప్పోత్సవం రోజున స్వామి వారు గోదావరిలో విహరించే హంస వాహనం అలంకరణ పనులు, ట్రయల్ రన్ లను పూర్తి చేయాల్సి ఉంది.

### రోజుకో అవతారం.. భద్రాద్రిలో ప్రత్యేకం

ముక్కోటి ఏకాదశి ఉత్సవాల్లో భాగంగా జరిగే పగల్ పత్తు ఉత్సవాల్లో స్వామివారు రోజుకో అవతారంలో దర్శనమివ్వడం భద్రాచలంలోనే ప్రత్యేకత. విశేషంగా అలంకరించిన స్వామి వారిని మిథిలా స్టేడియంలో ఏర్పాటు చేసిన వేదికపై కొలువుదీర్చి భక్తులకు దర్శనం కల్పిస్తారు. అవతారాల అనంతరం రోజుకో ప్రభుత్వ శాఖ ఆధ్వర్యంలో రావత్తు సేవలు నిర్వహిస్తారు.

| తేదీ | అవతారం |
|---|---|
| 31-12-2024 | మత్స్యావతారం |
| 01-01-2025 | కూర్మావతారం |
| 02-01-2025 | వరాహావతారం |
| 03-01-2025 | నరసింహావతారం |
| 04-01-2025 | వామనావతారం |
| 05-01-2025 | పరశు రామావతారం |
| 06-01-2025 | శ్రీరామావతారం |
| 07-01-2025 | బల రామావతారం |
| 08-01-2025 | శ్రీకృష్ణావతారం |
| 09-01-2025 | గోదావరి నదిలో తెప్పోత్సవం |

### గోడపత్రికలను ఆవిష్కరించి దేవాదాయ మంత్రి

భద్రాచలం శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానంలో ముక్కోటి ఏకాదశి వైకుంఠ ప్రయుక్త ముక్కోటి అధ్యయనోత్సవాల గోడపత్రాలను దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ హైదరాబాద్ లో ఆవిష్కరించారు . ఈ సందర్భంగా జనవరి 10వ తేదీ తెల్లవారుజామున జరిగే ఉత్తర ద్వార దర్శనానికి రావాలని దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ఆలయ ఈఓ ఎల్.రమాదేవి ఆహ్వాన పత్రిక అందజేశారు. పలువురు మంత్రులతో పాటు సిటీ సివిల్ కోర్ట్ జడ్జి , ట్రిబ్యునల్ చైర్మన్ మండా వెంకటేశ్వరరావు లకు ఆహ్వాన పత్రిక ను ఆలయ ఈఓ ఎల్.రమాదేవి,వేదిక కమిటీ సభ్యులు అందజేశారు

## దామరచర్లలో జన సురక్ష క్యాంప్



*చంద్రుగొండ, డిసెంబర్ 17(ప్రజా జ్యోతి ):*

జీవనజ్యోతి భీమా యోజన ప్రతి ఇంటికి ధీమానిస్తుందని డిపార్ట్మెంటల్ ఫైనాన్షియల్ అడిషనల్ సెక్రటరీ డాక్టర్ తంగిరాల తెలిపారు. మంగళవారం చంద్రుగొండ మండల పరిధిలోని అయ్యన్నపాలెం లక్ష్య గార్డెన్లో జన సురక్ష క్యాంపులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ పాల్గొన్నారు. ఈసందర్భంగా డాక్టర్ తంగిరాల మాట్లాడుతూ వార్షిక ప్రీమియం రూ 436తో రెండు లక్షల రూపాయల జీవిత బీమా లభిస్తుందని వార్షిక ప్రీమియం ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన లో 20 రూపాయలు చెల్లిస్తే 2 లక్షల రూపాయల ప్రమాద బీమా లభిస్తుందని ఇది ప్రతి ఇంటికి అవసరమని ప్రతి ఒక్కరు జీవిత బీమా చేయించుకోవాలని సూచించారు. జీవనజ్యోతి బీమా యోజన పథకం జిల్లాలోని చంద్రుగొండ మండలం దామరచర్ల మొదటి స్థానంలో నిలిచిందని ఇది ప్రతి గ్రామానికి ఆదర్శంగా నిలుస్తుందని కేవలం 456 లతో ప్రమాద బీమా జీవిత బీమా లభిస్తుందని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ప్రతి ఒక్కరూ వాలంటీర్ గా జీవిత బీమా తీసుకోవాలని ఇది కుటుంబాలకు ఉపయోగకరంగా ఉంటుందని 18 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాల వరకు ఉన్నవారికి అటల్ బీమా తీసుకుంటే 60 సంవత్సరాల తర్వాత పెన్షన్ తీసుకోవచ్చని తెలిపారు. ప్రతి ఒక్కరూ బ్యాంక్ అకౌంట్ కలిగి ఉండాలని తద్వారా రుణ సౌకర్యం తో పాటు వివిధ రకాల ప్రభుత్వ పథకాలను పొందటానికి అర్హులుగా ఉంటారని తెలిపారు. అనంతరం ఈ భీమా పొందిన పలువురికి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ విద్యా చందన, తెలంగాణ రాష్ట్ర ఎస్బిఐ జనరల్ మేనేజర్ ప్రకాష్ చంద్ర బేరర్, ఎస్బిఐ డీజీఎం ఎఫ్ ఐ ఎస్ ఎల్ బి సి ప్రశాంత్ కుమార్, బ్యారియర్ ఎస్బిఐ డీజీఎం ఏవో వరంగల్ ఘన శ్యామ్ సోలంకి ,ఎస్బిఐ రీజినల్ మేనేజర్ కొత్తగూడెం ఎం సత్యనారాయణ పాల్గొన్నారు.

## గుత్తి కోయ కుటుంబాలకు అండగా ఉంటాం




(మొదటి పేజీ తరువాయి...)

దృష్టికి తీసుకురావాలన్నారు. గ్రామ సమస్యలను గుర్తించి జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. ఏ సమస్యలున్న తమ దృష్టికి తీసుకువస్తే ప్రభుత్వం చే మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ప్రాణింగ్ హీనింగ్ పౌండేషన్ సహకారంతో గుండాల పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 35 కుటుంబాలకు సోలార్ లైట్లు, దుప్పట్లు నిత్యవసర వస్తువులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సాయి మనోహర్, ఇల్లెందు డిఎస్పి చంద్రభాను, గుండాల సీఐ రవీందర్, టేకులపల్లి సిఐ సురేష్, ఎస్సైలు చంద్రమౌళి, రతీష్, అల్లపల్లి వైద్యురాలు సంఘమిత్ర, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ హాస్పిటల్ లను బలోపేతం చేయాలి

**ప్రవేట్ ఆసుపత్రులలో జరుగుతున్న దోపిడీని అరికట్టాలి**

**పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్**

**పి ఓ డబ్ల్యు తెలంగాణ మాజీ రాష్ట్ర కార్యదర్శి చంద్ర అరుణ డిమాండ్ చేశారు**



*టేకులపల్లి, డిసెంబర్ 17, ప్రజాజ్యోతి:*

పి ఓ డబ్ల్యు, పివైఎల్ సంఘాలఆధ్వర్యంలో మంగళవారం టేకులపల్లి మండలం సులానగర్ లో ప్రభుత్వ ఆసుపత్రుని బలోపేతం చేయాలని, ప్రైవేటు కార్పోరేట్ ఆసుపత్రుల దోపిడిని అరికట్టాలని తదితర డిమాండ్లతో కూడిన పోస్టర్లను ఆవిష్కరణ చేశారు. తదనంతరం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పి వై ఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ అజయ్, తెలంగాణ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి చంద్ర అరుణ, పి ఓ డబ్ల్యు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు యదలపల్లి సావిత్రి లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేయాలని, ఖాళీగా ఉన్న నర్స్ పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ ఆసుపత్రి లలో సరిపోను మందులు సరఫరా చేయాలని, ప్రైవేట్ కార్పొరేట్ హాస్పటల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని అనవసరమైన ఆపరేషన్లు, అనవసరమైన టెస్టులను ప్రభుత్వం నియంత్రించాలని డిమాం డ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపట్టామని వారన్నారు. ప్రజా ఆరోగ్యం పేరుతో అధికారంలోకి వచ్చిన పాలకులు పెద ,మధ్యతరగతి ప్రజలు వైద్యం అందక ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేయడంలో ఘోరంగా విఫలం అవుతున్నారని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్షులు దారావత్ దేవా, జిల్లా సహాయ కార్యదర్శి పూనేం మంగయ్య, ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యు జిల్లా నాయకురాలు కోరం ముత్తక్క తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి

**సమగ్ర శిక్షా ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ వర్తింపజేయాలి.**

*టేకులపల్లి, డిసెంబర్ 17, ప్రజాజ్యోతి:*

సమగ్ర శిక్షా ఉద్యోగులు గత 8 రోజులుగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్ వద్ద గల ధర్నా చౌక్ లో చేస్తున్న సమ్మెకు తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ మద్దతు,సంఘీభావాన్ని తెలిపారు.ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు 8 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించుటలో భాగంగా చర్చలకు పిలవకుండా తాత్సారం చేయడం సరైనది కాదని,రాష్ట్ర ముఖ్యమంత్రి వారిని చర్చలకు పిలిచి వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని,కేజీబీవీలో చదువుతున్న పేద విద్యార్థినీలకు విద్యాపరంగా నష్టం జరగకుండా కేజీబీవీ సిబ్బంది సమస్యలను పరిష్కరించి సిబ్బంది విధులకు హాజరై నాణ్యమైన విద్య అందించేటట్లు చూడాలని,సమగ్ర శిక్షా అభియాన్ లో చాలా సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉద్యోగుల యొక్క సర్వీసును రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు వెంటనే క్రమబద్ధీకరించి మాట నిలుపుకోవాలని,ఈలోగా వారికి మినిమం టైం స్కేల్ వర్తింపచేయాలని,వారి యొక్క ప్రధాన డిమాండ్లన్నింటినీ పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్షా ఉద్యోగులు వారి యొక్క పూర్తి సమయాన్ని ఉద్యోగ విధులకే కేటాయిస్తూ,రాష్ట్రప్రభుత్వానికి సహకరిస్తూ,రాష్ట్ర విద్యాశాఖ పథకాలు సజావుగా అమలు కావడంలో సహకరిస్తున్న,కేజీబీవీ లో పనిచేస్తున్న ఉపాధ్యాయునిలు ఆ



పాఠశాలల్లోని విద్యార్థినీలకు నాణ్యమైన విద్యనందిస్తూ 24 గంటలు పనిచేస్తున్నారని,రాష్ట్రప్రభుత్వ ఆదేశాలను పాటిస్తూ నాణ్యమైన విద్యను అందించడంలో,పాఠశాలవిద్యాబలోపేతంలో తమవంతు పాత్రను పోషిస్తున్నసమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే రెగ్యులరైజ్ చేసి, సమాన పనికి సమాన వేతనం,మినిమం టైం స్కేల్ ఇవ్వాలని,వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని,అన్ని రకాల సెలవులు వర్తింపజేయాలని,హెల్త్ కార్డులు జారీ చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమ్మెకు శిబిరంలో టిపిటిఎఫ్ జిల్లా కార్యదర్శి బి.రమేష్, ఎస్.ఎస్.ఏ కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు మోహన్ భూక్య,ప్రధాన కార్యదర్శి చందు భట్టు,వర్కింగ్ ప్రెసిడెంట్ పి. సిద్దు,ముఖ్య సలహాదారు వనమా సురేష్,ఉద్యోగులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాన్స్ జెండర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

*ఇల్లందు, డిసెంబర్ 17, ప్రజాజ్యోతి:*

జీవనాధారం లేని ట్రాన్స్ జెండర్లను ప్రభుత్వం ఆదుకోవాలని శివశక్తి దండు సారయ్య (సారిక) కోరారు. మంగళవారం స్థానిక ఆర్ అండ్ ఆర్ కాలనీలోని 13వ వార్డు దండు సారయ్య స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దండు సారయ్య మాట్లాడుతూ ట్రాన్స్ జెండర్లకు ఇళ్ళు, రేషన్ కార్డు, గుర్తింపు లేదని, అవి తమకు వచ్చేలా చూడాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ట్రాన్స్ జెండర్లకు ప్రభుత్వం పెన్షన్ ఇవ్వడం జరుగుతుందని, తెలంగాణ రాష్ట్రంలో సైతం తమకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. ట్రాన్స్ జెండర్లు బిక్షాటన చేస్తేనే జీవించడం కొనసాగుతుందని, ఎవరి వద్ద కూడా దౌర్జన్యంగా తాము ప్రవర్తించడం లేదని స్పష్టం చేశారు. గతంలో ట్రాన్స్ జెండర్లకు కిరాయికి ఇల్లులు ఇవ్వాలంటే భయపడేవారని, ట్రాన్స్ జెండర్ల పైసలు ఇచ్చి ప్రేమను కొనుక్కోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా చదువుకున్న ట్రాన్స్ జెండర్లకు ప్రభుత్వ శాఖలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, చదువు లేని వారికి ఏదో ఒక ఉపాధి కల్పించాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు. గత ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ను కలిసి తమ సమస్యలు విన్నవించుకుందామని పలు దఫాలుగా ప్రయత్నాలు చేసినప్పటికీ అపాయింట్మెంట్ దొరకలేదని పేర్కొన్నారు. మరీ ముఖ్యంగా



కొత్తగూడెం నుండి వచ్చే ట్రాన్స్ జెండర్లు ఇల్లందుకు వచ్చి ఇక్కడ బిక్షాటన చేస్తూ ప్రజలను ఇబ్బందులు గురి చేయడం జరుగుతుందని, భవిష్యత్తులో మరల అలా జరగకుండా చూస్తామని తెలిపారు. ఇతర ప్రాంతాల నుండి ఇల్లందుకు వచ్చే ట్రాన్స్ జెండర్లతో ఈ విషయాలపైనే వివాదాలు తలెత్తుతున్నాయని, తాము అడ్డుకుంటే సహకరించే వారు ఎవరూ లేకపోవడం బాధాకరమన్నారు. ఇల్లందులో 16 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారని, భిక్షాటన చేయవద్దంటే జీవనోపాధి కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి ట్రాన్స్ జెండర్లకు న్యాయం చేయాలన్నారు. ఈ సమావేశంలో ట్రాన్స్ జెండర్లు స్వరూప, అఖిల, హన్సిక, సహస్ర, రాధిక తదితరులు పాల్గొన్నారు.

# నేడు మార్కెట్ యార్డ్ ప్రారంభం

*చంద్రుగొండ, డిసెంబర్ 17( ప్రజా జ్యోతి ):*

చంద్రగుండ మండలం అయిన పాలెం లోని మార్కెట్ యార్డ్ ను నేడు లాంఛనంగా ప్రారంభించనున్నారు. కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆదేశాలతో మార్కెట్ యార్డ్ ను తహసీల్దార్ సంధ్యారాణి మంగళవారం పరిశీలించారు. ఇటీవల కాంగ్రెస్ నాయకులు రైతులు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ కు కలెక్టర్ జితేష్ బి పార్టీలకు మార్కెట్ యార్డ్ ను వినియోగంలోకి తీసుకురావాలని తెలపడంతో దానికి అనుగుణంగా మార్కెట్ యార్డులో రైతులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగు చర్యలు తీసుకోవాలని మార్కెట్ యార్డు సూపర్వైజర్ హిమా బాజ్ హుస్సేన్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాలోతు భోజ్యానాయక్, సారేపల్లి శేఖర్, ఫజల్ భక్ష్ ,చాపల మడుగు లక్ష్మణ్, కిరణ్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.



# సర్వేను పరిశీలిస్తున్న అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్

**ఇందిరమ్మ ఇల్లు సర్వే పక్కాగా నిర్వహించాలి**



*టేకులపల్లి, డిసెంబర్17, ప్రజాజ్యోతి:*

నిరుపేదలకు ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక ప్రక్రియలో భాగంగా ఇంటింటి సర్వేను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ మంగళవారం పంచాయితీ కార్యదర్శి ఆధ్వర్యంలో ఇంటింటి సర్వేలో భాగంగా ఇందిరమ్మ ఇళ్లు యాప్ ద్వారా మండలంలో సులానగర్ గ్రామంలో జరుగు సర్వేను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ ఈ సందర్భంగా మాట్లాడుతూ వివరాలు సేకరణ పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు, ఇందిరమ్మ ఇల్లు సర్వే పక్కగా నిర్వహించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్రావు, తాసిల్దార్ నాగ భవాని, ఎంపీ ఓ గణేష్ గాంధీ, సులానగర్ కార్యదర్శి పవిత్ర తదితరులు పాల్గొన్నారు.

# బొడ్రాయి సెంటర్లో రోడు సమస్యల పై పర్యటన

**–జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్**



*టేకులపల్లి, డిసెంబర్ 17, ప్రజాజ్యోతి:*

టేకులపల్లి పంచాయతీ బొడ్రాయి సెంటర్ కు సంబంధించిన రోడ్లను, మరి కొన్ని సమస్యలపై బొడ్రాయి సెంటర్లో పరిశీలిస్తూ అక్కడ ఉన్నటువంటి గ్రామస్తులను సమస్యలు అడిగి తెలుసుకుని, సమస్యలు ఏవైతే ఉన్నాయో స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య, సంబంధిత అధికారులతో దృష్టికి తీసుకువెళ్లి త్వరగా సమస్యలన్నీ తీరేలా కృషి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చిన జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రెడ్యానాయక్, సర్దార్, మూడు పవన్, చందర్ సింగ్, మూడు గణేష్, శేఖర్, సుదీప్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు. టేకులపల్లి మండలం గంగారం పంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త జోగా చంద్రశేఖర్ అనారోగ్యంతో మృతి చెందడంతో భౌతికాయానికి నివాళులర్పించిన జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్.

# మృతుని కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



*దమ్మపేట, డిసెంబర్ 17(ప్రజాజ్యోతి );*

దమ్మపేట మండల కేంద్ర నివాసితుడైన అరటికాయల వ్యాపారి చిలకా నరసింహారావు సోమవారం రాత్రి గుండెపోటుతో అకాల మరణం చెందారు. ఈ క్రమంలో అశ్వారావుపేట నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ మెచ్చా నాగేశ్వరరావు మంగళవారం నరసింహారావు మృతదేహాన్ని సందర్శించి,పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. మృతుని కుటుంబం పట్ల తీవ్ర సానుభూతి వ్యక్తం చేసి,అండగా ఉంటానని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమం లో బీఆర్ఎస్ నాయకులు పాకనాటి శ్రీనివాసరావు, అబ్దుల్ జిన్నా, యార్లగడ్డ శ్రీనివాసరావు, దారా జనార్ధన్ పాల్గొన్నారు.

## సంచార ముస్లిం లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి: సంచార ముస్లిం బాద్షా

*చంద్రుగొండ, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి):*



సంచార ముస్లిం లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సయ్యద్ బాద్షా డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మైనారిటీల పేరు చెప్పి మాకు న్యాయం చేస్తున్నారని విమర్శించారు. నిరుపేద సంచార ముస్లింస్కు కుట్టుమిషన్లు ఇవ్వాలని, ఇల్లు, ఇళ్ల స్థలాలు అందజేయాలని కోరారు.

## మహిళలకు క్రీడా పోటీలు




*ఇల్లందు, డిసెంబర్ 17, ప్రజాజ్యోతి:*



సింగరేణి దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం సింగరేణి మహిళా ఉద్యోగులకు జనరల్ మేనేజర్ ఆఫీసు ఆవరణలో క్రీడా పోటీలని నిర్వహించారు. ఈ క్రీడలలో మహిళలు ఎంతో ఉత్సాహంగా పాల ్గొని, వారి క్రీడా ప్రతభను ప్రదర్శించారు. ఈ క్రీడలలో పాల్గొన్న విజేతలకు డిసెంబర్ 23న జరిగే సింగరేణి దినోత్సవ వేడుకలలో జియం చేతుల మీదుగా బహుమతులnun అందజేయనున్నారు. ఏరియా సీనియర్ పర్సన్ ఆఫీసర్ సాయి స్వరూప్, సేవా సమితి కో–ఆర్డినేటర్ బికె. సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులకు క్వార్టర్స్ కౌన్సిలింగ్



*ఇల్లందు, డిసెంబర్ 17, ప్రజాజ్యోతి:*

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియా జియం వీసం కృష్ణయ్య ఆదేశాల మేరకు మంగళవారం యస్ఓటూ జియం కార్యాలయంలో ఉద్యోగులకు క్వార్టర్ కోసం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఓటూ జియం బొల్లం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ కౌన్సిలింగ్ లో ఫ్రెష్ ఎలాట్ మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన ఉద్యోగులకు క్వార్టర్లు కేటాయించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన వారికి క్వార్టర్ అలాట్మెంట్ ఉత్తర్వులు జారిచేయబడతాయని, అలాగే క్వార్టర్ ఎలాట్ మెంట్ కమిటి వారు పూర్తి పారదర్శకంగా, ఎలాంటి సిఫార్సులకు తావు లేకుండా నిబంధనలకు అనుగుణంగా క్వార్టర్స్ ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిజియం (పర్సనల్) జీవి. మోహనరావు, జూనియర్ అసిస్టెంట్ జి. వీరన్న, ఉద్యోగులు పాల్గొన్నారు.

# తెలంగాణలో లాఠీ రాజ్యం నడుస్తుంది

*ఇల్లందు, డిసెంబర్ 17, ప్రజాజ్యోతి:*



తెలంగాణ రాష్ట్రంలో లాఠీ రాజ్యం లూటీ రాజ్యం నడుస్తుందని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ ఆరోపించారు. లగచర్ల రైతులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ఆదేశాల మేరకు మంగళవారం కొత్త బస్టాండ్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్నకు బేడీలు వేసి, వారిపై థర్డ్ డిగ్రీ ప్రయోగించడం సిగ్గుమాలిన చర్య అని విమర్శించారు. థర్డ్ డిగ్రీ ప్రయోగించడానికి వారు రైతన్నలా లేక టెర్రరిస్టులా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ మంత్రులకేమో జల్సాలు, రైతులకు ఏమో బేడీలు అన్న చందంగా కాంగ్రెస్ ప్రభుత్వ పరిపాలన నడుస్తుందని విమర్శించారు. సోషల్ మీడియాలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తూ పోస్టులు పెడితే మా సోషల్ మీడియా కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టడం సిగ్గుమాలిన చర్య అన్నారు. తెలంగాణలో నిలదీస్తే నిర్బంధాలు, అడిగితే అరెస్టులు, ప్రశ్నిస్తే దాడుల పర్వంతో పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని ఆరోపించారు. ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగ బద్ధంగా కాకుండా పోలీసులతో పరిపాలన చేపిస్తున్న రేవంత్ ప్రభుత్వమని విమర్శించారు. అరాచక, దుర్మార్గ, నికృష్టమైన ప్రభుత్వాన్ని, రేవంత్ రెడ్డి నిరంకుశ పాలనను రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారన్నారు. చెయ్యని తప్పునకు కేవలం తమ భూమి తమకే ఉండాలని కోరుకున్నందుకు తమ భూమిని ప్రభుత్వం గుంజుకుంటుంటే ప్రతిఘటించిన పాపానికి కొడంగల్ నియోజకవర్గంలోని లగచర్ల గిరిజన, దళిత, బలహీన వర్గాల రైతులను జైల్లో పెట్టిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కుతుందని పేర్కొన్నారు. వెంటనే రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేసి రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే వచ్చి ఇంటి నెంబర్లు






*ఇల్లందు, డిసెంబర్ 17, ప్రజాజ్యోతి:*

ఆఫీస్ చుట్టూ కాకుండా ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచనల మేరకు ఇంటి వద్దకే మున్సిపల్ అధికారులు వచ్చి ఇంటి నెంబర్ ఇవ్వనున్నట్లు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమిషనర్ సిహెచ్. శ్రీకాంత్ లు తెలిపారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని మొదటగా 12, 13 వార్డులలో అర్హులకు ఇంటి నెంబర్లు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి నెంబర్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య సూచనల మేరకు ఇల్లందు మున్సిపల్ పాలకవర్గం ప్రత్యేక కార్యచరణ చేపట్టిందని పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వార్డులో అర్హులైన ప్రతి ఇంటికి ఇంటి నెంబర్ ఇచ్చేందుకు ప్రత్యేక క్యాంపు ఏర్పాటు చేస్తామని తెలిపారు. అర్హులై ఇంటి నెంబర్ లేని వారు తమ డాక్యుమెంట్స్ ను దగ్గర పెట్టుకొని మీ వార్డులో క్యాంపు ఏర్పాటు చేసినప్పుడు ఇంటి నెంబర్ కోసం అప్లై చేసిన వెంటనే ఇంటి నెంబరు కేటాయిస్తామన్నారు. బృహత్తర కార్యక్రమాన్ని ఇల్లందు పట్టణ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కటకంచి పద్మ, జిల్లా కాంగ్రెస్ నాయకులు మడుగు సాంబమూర్తి, టిఆర్ఎస్ నాయకులు సిలివేరి సత్యనారాయణ, కడకంచి వీర స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దినేని హరినాథ్ బాబు, రఘువరపు రాకేష్, జాన్సన్, 12, 13 వార్డుల కమిటీ మెంబర్లు, ఇల్లందు మున్సిపాలిటీ ఆర్ఐ శ్రీనివాస్, అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## విద్యార్థులు రాబోయే పరీక్షలకు సంసిద్ధం కావాలి

*టేకులపల్లి, డిసెంబర్ 17, ప్రజాజ్యోతి:*



మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం విద్యార్థుల తల్లిదండ్రులతో టీచర్స్ మీటింగ్ ఏర్పాటు చేయడమైనది. ఈ సమావేశం నందు కళాశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు హాజరై తమ పిల్లల ప్రగతి నివేదికను వారు ఎలా చదువుతున్నారని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడమైనది. ప్రిన్సిపల్ సులోచన రాణి మండలంలో ఉన్న ఈ కళాశాల గత సంవత్సరం రాష్ట్రస్థాయిలో మంచి ఫలితాలు సాధించినది అదేవిధంగా ఈ సంవత్సరం కూడా విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని రాబోయే పరీక్షలలో విద్యార్థులకు 90 రోజుల ప్రణాళిక సిద్ధం చేశామని దాని అనుసరించి విద్యార్థులు రోజు కళాశాలకు వచ్చి అధ్యాపకులు చెప్పే విషయాలు తెలుసుకుని పరీక్షలకు సంసిద్ధం కావాలని కోరారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ సహాయ సహకారాలు అందించి విద్యార్థులను ప్రోత్సహించాలని కళాశాలలో మంచి అనుభవం ఉన్న అధ్యాపక బృందం ఉందని అన్నారు. కళాశాలలో సైన్స్ లాబ్ సౌకర్యం, గ్రంథాలయం, తరగతి గదులు విద్యార్థులకు ఉన్నాయి కాబట్టి తల్లిదండ్రులు కొత్తగా పదవ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులను ప్రభుత్వ కళాశాలలో ప్రవేశం పొందేలా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, బసవమ్మ, సత్యవతి, ముంతాజ్ అలీ, శంకర్రావు, వేణుగోపాల్, శ్రీనివాస్ రావు, వరలక్ష్మి, ప్రమోద్ కుమార్, నాగేశ్వరరావు, సిబ్బంది పుల్లారావు, రమేష్, సాంబయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీసీ కార్మిక సంఘం ఐఎన్టీయూసీలో చేరికలు

*బూర్గంపహాడ్, డిసెంబర్ 17, (ప్రజా జ్యోతి):*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలంలోని సారపాక ఐటిసి పిఎస్పీడీ టిఎన్టియుసి యూనియన్ కార్మికులు విజయ భాస్కర్ రెడ్డి, రెడ్డం రామకృష్ణారెడ్డి, సుతార్ నరేష్ కుమార్ (ఆఫీస్ బేరర్స్) లు టిఎన్టియుసి కార్యవర్గానికి రాజీనామా చేసి ఐఎన్టియూసి రాష్ట్ర ఉపాధ్యక్షులు మారం వెంకటేశ్వర రెడ్డి, స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు గోనె దారుగా సమక్షంలో మంగళవారం ఐఎన్టియుసి యూనియన్ లో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక మంచి వేతనం ఒప్పందం జరగాలంటే ఐఎన్ టియూసి పక్షాలను అత్యధిక మెజార్టీతో గెలవవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. పార్టీ పరంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆశీస్సులు మీకు ఎల్లవేళలా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కనీసవేతనాల సలహా మండలి (మినిమమ్ వేజెస్ అడ్వైజరీ బోర్డ్) సభ్యులు యారం పిచ్చిరెడ్డి, ఐఎన్టియుసి ఐటిసి సారపాక అధ్యక్షులు గొనె రామారావు, ఐ ఎన్ టి యు సి నాయకులు కార్యకర్తలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



# ఆకాంక్షిత జిల్లా అభివృద్ధి లక్ష్యసాధనకు బ్యాంకర్లు సహకరించాలి

## : అడిషనల్ సెక్రటరీ డి ఎఫ్ ఎస్, జి ఓ ఐ డాక్టర్ ఏం పి తంగిరాల






*కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 17(ప్రజాజ్యోతి):*

జిల్లాలో వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు రుణాల అందించడంలో అన్ని బ్యాంకులు సహకరించాలని డాక్టర్ ఏం పి తంగిరాల అడిషనల్ సెక్రటరీ డి ఎఫ్ ఎస్, జి ఓ ఐ అన్నారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో నీతి అయోగ్ ఆకాంక్షిత జిల్లా కార్యక్రమం లో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకు అధికారులు, జిల్లాలోని వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తో కలిసి నిర్వహించారు. సమీక్ష సమావేశంలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకాంక్షిత జిల్లా అభివృద్ధిలో భాగంగా విద్య, వైద్య ఆరోగ్యశాఖ, సంవర్ధక శాఖ, గ్రామీణాభివృద్ధి సంస్థ, వ్యవసాయ శాఖ తదితర శాఖలలో జిల్లాలో చేపడుతున్న అన్ని కార్యక్రమాలను శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర సభ్యులకు వివరించారు. జిల్లాలో నీటి కుంటలు, కెనాల్ బండ్ ప్లాంటేషన్, మునగ సాగు, మట్టితో ఇటుకల తయారీ వంటి కార్యక్రమాల గురించి కలెక్టర్ సభ్యులకు వివరించారు. ఎస్ఐడిబిఐ బ్యాంకు వారు ఎంఎస్ఎంఇ లకు కంపారిజన్ బయో గ్యాస్ ప్లాంట్ కోసం కెనరా బ్యాంక్, తేనెటీగల పెంపకం, డ్రాగన్ ఫ్రూట్ సాగు, జీడి పంట వంటి పంటల విస్తరణ, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, చిన్న తరహా పరిశ్రమలు, కమ్యూనిటీ పశువుల షెడ్లు తదితర అభివృద్ధి పనులు చేపట్టడానికి సహాయ సహకారం అందించాలని అడిషనల్ సెక్రటరీ, డీఎఫ్ఓ వారిని కోరారు. ఆకాంక్షిత క్రమంలో భాగంగా ఏఎంసీ రిజిస్ట్రేషన్, ఆసుపత్రులలో డెలివరీ, ఇప్పుడే పుట్టిన శిశువులకు తల్లిపాలు తాగించడం వంటి తదితర అంశాలలో పురోగతిపై అడిషనల్ సెక్రటరీ అధికారులను అభినందించారు. అనంతరం డాక్టర్ ఏం పి తంగిరాల అడిషనల్ సెక్రటరీ డి ఎఫ్ ఎస్, జి ఓ ఐ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, పీఎం జనరల్ యోజన మరియు ముద్ర రుణాలు మంజూరు చేయాలన్నారు. జిల్లాలో ముద్ర లోన్ మంజూరు ఎందుకు తక్కువగా బ్యాంక్ అధికారులను అడిగారు. ఆర్థిక మద్దతు పథకాలకు సంబంధించి వంద శాతం లక్ష్యసాధనకు బ్యాంకర్లు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఆకాంక్షిత జిల్లా అభివృద్ధిలో భాగంగా జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, నిన్న తరహా పరిశ్రమలు స్థాపించాలని అన్నారు. ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకంలో భాగంగా జిల్లాలో ప్రధానమంత్రి సురక్ష యోజన, అటల్ పెన్షన్ యోజన, పిఎం జనధన్ యోజన పథకాలను పంచాయతీ సెక్రటరీలు అత్యధిక లక్ష సాధన చేసిన పదిమందికి జనవరి 26 రిపబ్లిక్ డే రోజున సన్మానం, ప్రశంసా పత్రాలు అందజేపడతాయి అని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సిపిఓ సంజీవరావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ రామ్ రెడ్డి, అన్ని బ్యాంకుల అధికారులు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కిడ్నీ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్న గ్రామస్తులు

### రక్త నమూనాల సేకరణ

*జూలూరుపాడు డిసెంబర్ 17(ప్రజా జ్యోతి )*





మండల పరిధిలోని అనంతరాం గ్రామం గత కొంత కాలంగా అంతుబాటని కిడ్నీ వ్యాధులతో సతమతమవుతోంది గ్రామానికి ఏమైనా అరిష్టం జరిగిందా. ఎందుకు అనంతరాం గ్రామంలో కిడ్నీ సంబంధిత ఇబ్బందులు పడుతున్నారు. అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు గ్రామంలో ఎక్కడ చూసిన జనాల్లో చర్చ జరుగుతోంది డాక్టర్లు వాటర్ శాంపిల్స్ సేకరించి వాటర్ లో ఇబ్బందులు ఏమీ లేవని తేల్చారు వాటర్ లో ఇబ్బందులు లేకపోతే మరే ఇతరు ఇబ్బందులు ఉన్నాయని ప్రశ్నలు తలెత్తుతున్నాయి మరి గ్రామాల్లో ఆల్కహాల్ సేవించడం వల్ల కిడ్నీలు పాడైతున్నాయి అనుకుంటే వయసుతో సంబంధం లేకుండా చిన్న పిల్లలకు యుక్త వయస్సు పిల్లలకు మధ్య వైస్కులకు కూడా కిడ్నీ సంబంధిత వ్యాధులు వస్తున్నాయి మరి ఈ వాదన నిజం కాదు కదా అనే చర్చ జరుగుతోంది మరోవైపు జీవనశైలిలో ముఖ్యంగా ఆహారం విషయంలో ఏమైనా మార్పులు ఉన్నాయా జన్యుపరంగా సంక్రమిస్తున్నాయా లేక మితిమీరి యాంటీబయాటిక్స్ వాడుతున్నారా అనే విషయాలపై లోతుగా అధ్యయనం జరగాల్సి ఉంది అందుకు టెక్నికల్ టీం సర్వే జరపాల్సిన అవసరం ఉంది ఈ విషయమే కలెక్టర్ స్పందించి మంగళవారం అనంతరాం లో హెల్త్ క్యాంపులు నిర్వహించాలని సూచించడంతో యంత్రాంగం అప్రమత్తమై డాక్టర్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ ని ఏర్పాటు చేసి బ్లడ్ నమూనలను సేకరించారు మరోవైపు కిడ్నీ వ్యాధితో మంచానికే పరిమితమైన కొందరి డయాలసిస్ చేసుకోవాలంటే స్లాట్ బుకింగ్ తప్పనిసరి అవుతుంది స్లాట్ బుకింగ్ వచ్చేసరికి పేషెంట్ల పరిస్థితి మరి దిగజారుతోంది డయాలసిస్ సెంటర్లు అయినా కనీసం అందుబాటులో కి తీసుకురావాలని ప్రజల ముఖ్యమంత్రి ముక్తకంఠంతో కోరుతున్నారు మరొక్క మండల యంత్రాంగం మండల అభివృద్ధి అధికారి కరుణాకర్ రెడ్డి పంచాయతీ అధికారి తులసిరాములు ప్రజలకు అవగాహన కల్పించేందుకు కళాజాతాలను సైతం రంగంలోకి దింపారు. ఏది ఏమైనా కిడ్నీ సంబంధిత వ్యాధులు ఆ ఒక్క గ్రామానికి ఎందుకు వస్తున్నాయి అనే కారణాలను వెలికి తీయాల్సి ఉంది మరొకటి డయాలసిస్ సెంటర్లను కనీసం అందుబాటులోకి తీసుకురావాల్సి ఉంది

# కార్మికుల హక్కుల కోసం నిరంతరం పోరాడేది ఏఐటీయూసీ నే

### జిల్లా అధ్యక్షులు కంచర్ల జములయ్య

### హమాలీ కార్మికుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి.

*జూలూరుపాడు, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి )*




కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడేది ఏఐటీయూసీ నేనని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కంచర్ల జమలయ్య పేర్కొన్నారు. మంగళవారం ఏఐటీయూసీ బృందం జూలూరుపాడు మండల కేంద్రంలోని ఉప మార్కెట్ యార్డ్ ను సందర్శించారు. ఈ సందర్భంగా జములయ్య మాట్లాడుతూ జూలూరుపాడు ఉప మార్కెట్ యార్డులో కనీస సౌకర్యాలు లేక హమాలీలు, రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్నారు. ఈ ఉపమార్కెట్ నుంచి వచ్చే ఆదాయం ఖమ్మం జిల్లాకు వెళుతున్న నేపథ్యంలో, హమాలీలకు సౌకర్యాలు కల్పించడంలో మార్కెట్ యంత్రాంగం వైఫల్యం చెందిందని ఆయన ఆరోపించారు. కార్మికులకు సమగ్ర చట్టం ప్రకారం ఏ కార్మికుడికైనా ప్రమాదవశాత్తు ప్రమాదం జరిగితే 10 లక్షలు వరకు ఎక్స్గ్రేషియా చెల్లించాలని, కార్మికులకు సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్ కోసం జిల్లా మంత్రులు స్థానిక శాసనసభ్యులు చొరవ చూపి తక్షణమే మార్కెట్ యార్డ్ ను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండెపిన్ని వెంకటేశ్వర్లు, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి జక్కుల రాములు, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి sk నాగుల్ మీరా, ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శులు, sk చాంద్ పాషా, గార్లపాటి శివకృష్ణ, ఏఐటీయూసీ నాయకులు పత్తిపాటి మహేష్, పత్తి మార్కెట్ మేస్త్రిలు, పోతురాజు బోడయ్య, మంద నరసింహారావు, పప్పుల జాన్, పండు, గతం బాబురావు, మందా లక్ష్మీనారాయణ, ఇల్లంగి సుందర్రావు, నరసింహారావు, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ లో ఎమ్మెల్యే జారే తొలి ప్రసంగం

### ఆసక్తిగా తిలకించిన ప్రజలు

*దమ్మపేట, డిసెంబర్ 17(ప్రజాజ్యోతి ):*



అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ మంగళవారం రాష్ట్ర అసెంబ్లీ లో తొలిసారి ప్రసంగించారు. జారే ప్రసంగాన్ని మండల ప్రజలు, పార్టీ కార్యకర్తలు టీవీ చానెళ్ళలో, సామాజిక మాధ్యమాలలో పెద్దయెత్తున వీక్షించారు. ముందుగా ఎమ్మెల్యేగా చారిత్రాత్మక మెజారిటీతో గెలుపుకు సహకరించిన మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు సభాముఖంగా జారే కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండలంలోని పలు సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించిన ఆయన పరిష్కార మార్గాలను ప్రభుత్వానికి విన్నవించారు. జారే తొలి ప్రసంగం ఆకట్టుకుందని మండల ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రసంశలు తెలిపారు.

# పి ఆర్ టి ఓ రాష్ట్ర కార్యదర్శిగా ఆకుల ఏవి సీతారాం



*భద్రాచలం టౌన్, డిసెంబర్ 17(ప్రజాజ్యోతి )*

భద్రాచలం లో జరిగిన పి ఆర్ టి ఓ రాష్ట్ర కమిటీ సమావేశంలో పి ఆర్ టి ఓ రాష్ట్ర కార్యదర్శిగా ఆకుల ఏ వి సీతారాం ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు డి వెంకటేశ్వర్లు నూతనంగా ఎనికైనా సీతారాంని అభినందించారు. రాష్ట్ర కార్యదర్శిగా ఎనికైనా సీతారాం 26 సంవత్సరాలుగా ఉపాధ్యాయగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం దుమ్ముగూడెం మండలం తురుబాక గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా సీతారాం కి రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనకొండ శ్రీనివాస్, కారంపూడి దేశం బాబు, బెక్కంటి శ్రీనివాస్, తన్నీరు శ్రీనివాస్, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు వంశీ మోహన్, భద్రాచలం మండల అధ్యక్షులు కృష్ణ అభినందనలు తెలియజేశారు.

# ఓటు హక్కు అవగాహన కార్యక్రమం




*బూర్గంపహాడ్, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి )*

పంచాయతీ ఎన్నికల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ వారి ఆదేశాల మేరకు అన్ని గ్రామాలలో బూత్ లెవల్ అధికారుల ద్వారా జరుగుతున్న స్పెషల్ సమ్మరీ ఓటర్ల నమోదు, సవరణ కార్యక్రమంలో భాగంగా బూర్గంపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఓటరు అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఓటరు అవగాహన కార్యక్రమంలో ఐకెపి మహిళలతో రంగోలి ఏర్పాటు చేయుట జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జమలారెడ్డి చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారికి ఓటరు నమోదుపై అవగాహన కల్పించి గ్రామాలలో ప్రజలందరికీ స్పెషల్ సమ్మరీ కార్యక్రమాల గురించి తెలియజేయుటకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సునీల్ కుమార్ శర్మ, ఏపిఎం నాగర్జున, ఏపీఓ విజయలక్ష్మి ,మండల పరిషత్ టైపిస్టు మాధవి, యూడిసి రఘుకుమార్, ఐకెపి సీసీలు అరుణ, తులసి, లీలావతి, నిర్మల, రాంబాబు, పంచాయతీ కార్యదర్శి ప్రభాకర్, కంప్యూటర్ ఆపరేటర్లు సునీత, చంద్రిక, ఇతర పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# రైతుకు బేడీలు వేస్తారా..?





### కుటుంబం కోసం రైతులను బలి చేస్తారా..?

### లగచర్ల రైతులకు అండగా ఉంటాం

### అక్రమ కేసులు కొట్టివేసి రైతులను వెంటనే విడుదల చేయాలి...

### మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మెచ్చా నాగేశ్వరరావు

**అశ్వారావుపేట, డిసెంబర్ 17, ప్రజాజ్యోతి:**

కుటుంబం కోసం రైతులను బలి చేసిన చరిత్ర ఏ ప్రభుత్వానికైనా ఉందా.. రైతులకు బేడీలు వేసి ఇంతగా బరితెగిస్తారా వారిపై పెట్టిన అక్రమ కేసులు కొట్టివేసి వెంటనే విడుదల చేయాలని అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మచ్చా నాగేశ్వరరావు అన్నారు. అశ్వారావుపేట దమ్మపేట మండల టిఆర్ఎస్ నాయకులతో కలిసి నియోజకవర్గ కేంద్రంలో ఉన్న బాబాసాహెబ్ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి సద్బుద్ధి కలగజేయాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తుందని కుటుంబ సభ్యులకు తమ భూములు ఇవ్వమన్న లగచర్ల గిరిజనులను హింసకు గురిచేస్తున్నారని మండిపడ్డారు. గుండెపోటుతో ఉన్న రైతును ఆసుపత్రికి తీసుకెళ్లే క్రమంలో ఆయనకు బేడీలు వేసి తీసుకెళ్లడం ఎంత బాధాకరంగా ఉంటుందో అర్థం చేసుకోవాలన్నారు. అన్నం పెట్టే రైతుకు చేతికి బేడీలు వేసి నీచ సంస్కృతికి పాల్పడి కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు పైశాచిక ఆనందాన్ని పొందుతున్నారన్నారు. పాలించడానికి ఎన్నుకున్న ప్రభుత్వం హింసించడం సిగ్గుచేటని ఆ పార్టీ కార్యకర్తలే ఎంతో వేదన పడుతున్నారన్నారు. కేటీఆర్ ను అరెస్టు చేసేందుకు ఢిల్లీ వెళ్లి కాళ్లు మొక్కుతున్నారని, ఒక్క కేటీఆర్ ని అరెస్టు చేస్తే గ్రామ గ్రామాన ఎందరో కేటీఆర్ లు పుట్టుకొస్తారన్న విషయాన్ని ప్రభుత్వం గమనించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధికార ప్రతినిధి యుఎస్ ప్రకాష్ రావు, మాజీ ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, మాజీ జెడ్పిటిసి జూపల్లి రమణారావు, పార్టీ పట్టణ అధ్యక్షులు సత్యవరపు సంపూర్ణ, సీనియర్ నాయకులు సంక ప్రసాద్, మందపాటి మోహన్ రెడ్డి, కాసాని చంద్రమోహన్, అంకత ఉమామహేశ్వరరావు, మాజీ వైస్ ఎంపీపీ ఫణీంద్ర, మాజీ సర్పంచ్ నారం రాజశేఖర్, మోటూరి మోహన్, సోమానీ రాజ రమేష్, చరణ్, దొడ్డ రమేష్, గాజు బోయిన ఏసు బాబు, తదితరులు పాల్గొన్నారు.

## లగచర్ల రైతన్నల అక్రమ అరెస్టుకు బీఆర్ఎస్ నిరసన

### –అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం



**ములకలపల్లి, డిసెంబర్ 17, ప్రజాజ్యోతి:**

లగచర్ల రైతన్నల అక్రమ అరెస్టు, అణిచివేత లకు నిరసనగా బీఆర్ ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని అంబేత్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు మోరంపూడి అప్పారావు మాట్లాడుతూ బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావుల పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్రంలో రైతన్నలపై జరుగుతున్న అక్రమ అరెస్టులు, అణిచివేతలకు నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. లగచర్ల రైతులపై కాంగ్రెస్ ప్రభుత్వం అక్రమ అరెస్టులు చేయించడం, వారిని ఇబ్బందులకు గురిచేయడం సిగ్గుచేటన్నారు. వెంటనే వారిపై కేసులు ఎత్తివేసి జైల్లో ఉన్న రైతులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు వాడే నాగరాజు, గడ్డం భవానీ, బైటి రాజేష్, బీఆర్ఎస్ నాయకులు శెనగపాటి సీతారాములు, సూరం పుల్లారావు, గడ్డం నతానియేల్, వెంకన్న, కర్ణాటి రమేష్, పలగాని చెన్నకేశవులు, కందుకూరు. సత్యనారాయణ, ఆదిమూలం యాదగిరి, కుంజా వెంకటేష్, బర్జూరి కృష్ణ, బజ్జూరి నాగేశ్వరరావు, కుంజా సూర్యనారాయణ, కనకం సతీష్, కనకం రాములు, వాడే నాసరయ్య, వీరమల్ల వెంకన్న, సవలం వీరభద్రం, కుంజా సుజాత, పద్దం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన జాతి సంక్షేమమే సేవాలాల్ సేన లక్ష్యం

### గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు పరచాలి

### సేవాలాల్ యువ సేన మండల అధ్యక్షులు గా అజ్మీరా గణేష్ నాయక్ ఎన్నిక



**పాల్వంచ, డిసెంబర్17(ప్రజా జ్యోతి):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచ పట్టణంలో గుగులోత్ భద్రు నాయక్ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువ సేన అధ్యక్షులు బానోత్ ప్రతాప్ నాయక్ పాల్గొన్నారు సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు సభావట్ శ్రీనివాస్ నాయక్ మరియు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ గోపి రాథోడ్ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి యువసేన మండల అధ్యక్షులుగా అజ్మీరా గణేష్ నాయక్ ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. గిరిజన జాతి సంక్షేమమే సేవాలాల్ సేన లక్ష్యమని అన్నారు ముఖ్యంగా గిరిజన రక్షణ చట్టాలైన 1/59,1/70, పీసా చట్టాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. ఏజెన్సీ ప్రాంతాలలో పూర్తి హక్కుల గిరిజనులకు దక్కేలా ప్రభుత్వాలు చట్టాలను రూపొందించాలని అన్నారు ప్రతి గిరిజన బిడ్డ సేవాలాల్ మహారాజ్ ఆశయ సాధన కోసం కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సేవాలాల్ సేన నిరంతరం పోరాటం చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకులు ఆంగోత్ నగేష్ నాయక్ జిల్లా నాయకులు నునవత్ రాజానాయక్, కిషోర్ నాయక్, బానోత్ వీరేందర్ కుమార్, రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు

## వామపక్ష ఉద్యమాలకు పుట్టినిల్లు ఇల్లందు




**ఇల్లందు, డిసెంబర్ 17, ప్రజాజ్యోతి:**

వామపక్ష ఉద్యమాలకు ఇల్లందు పుట్టినిల్లని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోమయ్య అన్నారు. మంగళవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్యాలయం నందు ఆయన మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రాష్ట్రంలో ఒక ప్రత్యేకత ఉందన్నారు. పారిశ్రామిక జిల్లా కేంద్రంగా మూడు లక్షల మంది కార్మిక వర్గం ఉందని పేర్కొన్నారు. అత్యధికంగా గిరిజన వెనుకబడ్డ వర్గాల వారు ఉన్నారన్నారు. వ్యవసాయ రంగం కూడా ప్రముఖ పాత్ర పోషిస్తుందని, కేటీపీఎస్, స్పాంజ్ ఐరన్, సింగరేణి, ఐటిసి ఉన్నాయని, ప్రైవేటీకరణ, టెక్నాలజీ, యాంత్రికరణ పెరిగి ఉద్యోగాలు తగ్గాయన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో పరిశ్రమలు మూతపడుతున్నాయని ఆరోపించారు. పాలక ప్రభుత్వాల విధానాలను ప్రతిఘటిస్తూ పారిశ్రామికంగా ముందుకు తీసుకుపోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సీతారామ ప్రాజెక్టు ద్వారా జిల్లా అంతటికి సాగు తాగునీరు అందించాలని, రైతులకు నష్టపరిహారాలు, కొత్త పరిశ్రమల స్థాపన ఉపాధి కల్పనకై ఉద్యమలు నిర్వహించే ప్రణాళిక మహాసభల్లో రూపొందిస్తున్నామని తెలిపారు. నూతన బొగ్గు బావులతో పూర్వవైభవం తేవాలన్నారు. ఆశ, సమగ్ర శిక్షణ ఉద్యోగులు, మధ్యాహ్నం భోజన వర్కర్లు, తదితర అనేక స్కీమ్ వర్కర్ల సమస్యలపై అలుపెరగని పోరాటం సిపిఎం సీఐటీయూ ప్రజా సంఘాలు చేస్తున్నాయన్నారు. ఇల్లందు అభివృద్ధి, స్కీమ్ వర్కర్ల సమస్యలపై కూడా మహాసభలో చర్చిస్తామన్నారు. ఆర్థిక సహకారం అందించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 20, 21న జరిగే జిల్లా సిపిఎం మహాసభల విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. రెండు రోజులు జరగనున్న మహాసభలకు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర నాయకులు, వందలాది మంది మహాసభల ప్రతినిధులు హాజరుకానున్నారు. మహాసభలకు 10 కమిటీలు వేశామని విజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, జిల్లా కార్యదర్శి అన్నారపు కనకయ్య, జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, కొండపల్లి శ్రీధర్, రేపాగుల శ్రీనివాస్, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్, మండల నాయకులు తాలూరి కృష్ణ, అబ్బాస్, మన్యం మోహన్ రావు పాల్గొన్నారు.

## అనుమతి ఇచ్చి అరెస్ట్ చేయటం అమానుషం

### అరెస్టు చేసిన కార్మికులను బేషరతుగా విడుదల చేయాలి

### ఏఐటియుసి మండల కార్యదర్శి షేక్ జబ్బార్



**ములకలపల్లి, డిసెంబర్ 17, ప్రజాజ్యోతి:**

గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై అన్ని కార్మిక సంఘాల జేఏసీ నాయకులు మంగళవారం నిర్వహించే ధర్నాకు సిటీ పోలీస్ కమిషనర్ అనుమతి ఇచ్చి అరెస్ట్ చేయడం అమానుషమైన చర్య అని ఏఐటీయూసీ మండల కార్యదర్శి షేక్ జబ్బార్ అన్నారు. మంగళవారం జగన్నాధపురం పంచాయితీ కార్యాలయం వద్ద కార్మికులతో కలిసి అక్రమ అరెస్టులకు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్నా కోసం అనుమతి ఇచ్చినటువంటి పోలీసులు మంగళవారం ఇందిరాపార్క్ వద్ద ధర్నా చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులందరినీ అరెస్ట్ చేయడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. కార్మిక సమస్యలపై ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించిన రాబోయే రోజులలో నిరవధిక సమ్మెకు జేఏసీ తరుపున పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈరోజు జగనాధపురం పంచాయతీ కార్యాలయం వద్ద పంచాయతీ కార్మికుల ఉద్దేశించి మండల కార్యదర్శి ఎస్కే జబ్బర్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అధికారం రాక ముందు ఒక మాట అధికారం వచ్చినాక మరో మాట మాట్లాడటం సరైన పద్ధతి కాదన్నారు. న్యాయమైన గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించి, అరెస్ట్ చేసిన కార్మికులను బే షరతుగా విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు కోర్సా పొట్టి, కనకం చెన్నయ్య, మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# భద్రగిరి రామయ్యకు బంగారు హారం బహుకరణ

**భద్రాచలం, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో కొలువైన స్వామివారికి గుంటూరుకు చెందిన పదర్తి బ్రదర్స్ 36 గ్రాముల రూ. 2.50 లక్షల బంగారు హారాన్ని మంగళవారం బహుకరించారు.దీనిని ఆలయ అధికారులకు భక్తులకు అందజేశారు. అనంతరం అర్చకులు ప్రత్యేక పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు. అన్నదానానికి భక్తుల వితరణ..భద్రాచలం శ్రీసీతారామచంద్ర స్వామి దేవస్థానంలో అన్నదానానికి విశాఖపట్నంనర్సింహనగర్‌కు చెందిన భక్తులు ఏవీకే అగదీష్ కుమార్, శాంతిశ్రీ దంపతులు రూ.లక్ష విరాళంగా ఆలయ ఉద్యోగులకు వితరణ అందజేశారు.





# ఇసుక సొసైటీలపై తప్పుడు ప్రచారాలు ఎందుకు...?

**మెజారిటీ సభ్యులు లేరనే వాదనను ఖండిస్తున్నాం.**

**తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదు.**

**గిరిజనుల ఆర్థిక అభివృద్ధిపై ఈర్ష్య ఎందుకు..?**

**చర్ల,డిసెంబర్ 17(ప్రజాజ్యోతి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,చర్ల మండలంలోని గిరిజనుల ఆర్థిక అభివృద్ధిని చూడలేక విషంకక్కుతున్న కొంతమంది వ్యక్తులు తప్పుడు ఆరోపణలతో అవాస్తవాలను ప్రచారం చేస్తూ గిరిజన సొసైటీకి చెందిన ఇసుక ర్యాంపును ఆపడానికి శతవిధాల ప్రయత్నం చేయడం పట్ల మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ఇర్పా శాంత, చీమలపాడుకు చెందిన శ్రీ సిరాజ్ మహిళా ఇసుక సొసైటీ అధ్యక్ష,కార్యదర్శులు, తెల్లం కౌసల్య, ఇరుప అరుణకుమారి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంగళవారం మండల పరిధిలోని కొయ్యూరు గ్రామంలో మాజీ జెడ్పిటిసి సభ్యురాలు ఇర్పా శాంతా స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేయడమే కాక దుమ్ముగూడెం గోదావరి నదిపై నిర్మిస్తున్న సీతమ్మ సాగర్ ప్రాజెక్టు కింది భాగంలో గల ఇసుక పూడికతీత నిర్వహణ బాధ్యతలను గిరిజనుల ఆర్థిక అభివృద్ధికోసం కేటాయిస్తుండగా ఇది ఓర్వలేని కొంతమంది శక్తులు తప్పుడు ప్రచారాలు చేస్తూ ఇసుక రీచ్ లను ఆపాలని ప్రయత్నం చేయడం ఎంతవరకు సమంజసం అని సూటిగా ప్రశ్నించారు.చీమలపాడు కు చెందిన శ్రీ సిరాజ్



ఇసుక ర్యాంపు సొసైటీ సభ్యులు 329 మంది కలిసి సొసైటీ గా ఏర్పడి ఇసుక ర్యాంపు నిర్వహించుకుంటూ ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు గిరిజన సొసైటీ సభ్యులు ప్రయత్నిస్తుండగా తప్పుడు ప్రచారాలతో రాంపులు నిలిపి వేయించేలా కుట్రలు పన్నుతో గిరిజనాభివృద్ధికి అంతరాయం కలిగించేలా పలువురు ప్రవర్తిస్తున్నతీరును వారు విమర్శించారు.వందలాది కుటుంబాల జీవనోపాధికి ఉపయోగపడే ఛీమలపాడు ఇసుక ర్యాంపును అధికారులు వెంటనే సర్వే నిర్వహించి అనుమతులు మంజూరు చేయవలసిందిగా కోరారు. ఈ విలేకరుల సమావేశంలో కొయ్యూరు, చీమలపాడు, రామానుజవరం, సుందరయ్య కాలనీలకు చెందిన గ్రామ పెద్దలు కోరం సాంబశివరావు, ఇరుప భద్రయ్య,కాకా కృష్ణారావు,పూనెం లింగయ్య, సోడి రామకృష్ణ,మడప రామారావు,ఇరుప బాబురావు, ఎలకల గోపి, ప్రసాద్,కనితి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పెన్షనర్స్ డే వేడుకలు

**భద్రాచలం టౌన్,డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో కార్యాలయంలో పెన్షనర్ల డేను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ అధ్యక్షుడు బందు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులు పెన్షన్ పొందడానికి కారకుడైన డీఎస్ నకారా అని డీఎస్ నకారా పెన్షదారుల కోసం చేసిన న్యాయపోరాటం, ఆయను విశేష గుర్తింపు లభించడానికి కారణమైందన్నారు. పెన్షన్ హక్కులను మనమంతా కాపాడుకోవడమే ఆయనకు మనమిచ్చే ఘననివాళి అన్నారు. అనంతరం గంజిబాబు, గండేపల్లి సీతారత్నంలను పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో రాజబాబు, బద్రీనాథ్, ప్రధాన కార్యదర్శి కేఎస్ఎల్వీ ప్రసాద్, కోశాధికారి కృష్ణమూర్తి, సహాయ కోశాధికారి నాళం సత్యనారాయణ, సుబ్బయ్య



చౌదరి, శివప్రసాద్, రంగయ్య, విష్ణు, మొలకల సుబ్రమణ్యం, రాంబ్రహ్మాచారి, కృష్ణ, రాజు, అక్కయ్య, పంపన సత్యనారాయణ, రంద్రవతి, శిరీష, బందు నర్సింహారావు, దుర్గాప్రసాద్, పురుషోత్తం, రాంబాబు, పెన్షనర్లు పాల్గొన్నారు.

# లగచర్ల గిరిజన రైతులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

**–ఫార్మాసిటీ కోసం కేసీఆర్ 14వేల ఎకరాలు సేకరించారు.**

**–జైల్లో ఉన్న లగచర్ల బాధితులను తక్షణమే విడుదల చేయాలి.**

**–బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన అంబేడ్కర్ విగ్రహానికి వినతిపత్రం**

**భద్రాచలం, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి ):**

భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఆగచర్ల భూ సేకరణ బాధితులకు అండగా నిలిచేందుకు లగచర్ల గిరిజన రైతులపై పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలని నిరసన వ్యక్తం చేస్తూ భద్రాచలం బీఆర్ఎస్ మండల కన్వీనర్ ఆకోజు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం అంబేద్కర్ సెంటర్లో విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మాసిటీ కోసం హైదరాబాద్ శివారు ప్రాంతంలో కేసీఆర్ ప్రభుత్వంలో 14వేల ఎకరాలు సేకరించి పెడితే ఇప్పుడు అది కుదరదని గిరిజన రైతాంగం సాగు చేసుకుంటున్న భూములపై కొడంగల్ నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సొంత ఫార్మాసిటీ కోసం రైతుల వద్ద బలవంతంగా భూములు లాక్కొని ప్రయత్నాన్ని వ్యతిరేకించి భూములు కాపాడుకున్న రైతాంగానికి బీఆర్ఎస్ అండగా నిలిచిందన్నారు. వారిపై అక్రమంగా పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలని, సంగారెడ్డి జిల్లా జైల్లో ఉన్న రైతులను తక్షణమే విడుదల చేయాలని, గిరిజన పేదరైతాంగం పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి నశించాలని డిమాండ్ చేశారు దీనికి అంబేద్కర్ విగ్రహానికి నాయకులు వినతిపత్రం ఇచ్చి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కో–కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు, మండల నాయకులు కొల్లం ఆయ ప్రేమ్ కుమార్ అయినాల రామకృష్ణ, గుంజా ఏడుకొండలు, బత్తుల నర్సింహులు, ఇముంది నాగేశ్వరరావు, గుంజా బాబు, రాఘన సోము దాసు రా శివ దానియేల్ ప్రదీప్, బద్ది బాలీ సలోమి, ప్రియాంక రాణి తదితరులు పాల్గొన్నారు.



# గౌడు సమస్యలు పరిష్కారం కోరుతూ డిప్యూటీ సీఎం కలిసిన గౌడ నాయకులు



**గుండాల. ప్రజాజ్యోతి. 17.**

తెలంగాణ ఏజెన్సీ గౌడ కుల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఐదవ షెడ్యూల్ ప్రకారం ఏజెన్సీలోని గౌడలను ఎస్టీలుగా గుర్తించాలని ఉపముఖ్యమంత్రి పట్టి విక్రమార్కుని కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని కమిటీ నాయకులు తెలిపారు ఏజెన్సీ ప్రాంతంలో గౌడ కులస్తుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని గౌడ కులస్తుల సొసైటీలను పునరుద్ధరించాలని కోరుతూ ఉపముఖ్యమంత్రిని కలిశారు కలిశారు ఈ కార్యక్రమంల లో నాయకులు గుండ్ల నర్సయ్య నరాటి వెంకన్న ఉమ్మగాని సత్యం మండ రాజన్న బత్తిని సాయన్న ఎస్ఆర్ఎఫ్ తిరుపతి రేసు ఎల్లయ్య ఉప్పలయ్య సంపత్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను పరిశీలించిన పీవో

**భద్రాచలం, డిసెంబర్ 17 (ప్రజాజ్యోతి ):**

భద్రాచలం పట్టణంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఐటీడీఏ పీవో రాహుల్ మంగళవారం పరిశీలించారు. పంచాయతీలోని సర్వే జరుగుతున్న తీరును పరిశీలించి వివరాలు అధికారులను అడిగి తెలుసుకున్నారు. మొత్తం 19 లాగిన్ ఐడీల ద్వారా సర్వే జరుగుతుందని, 8470 దరఖాస్తులకు సంబంధించి ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సర్వే చేస్తుందని ఆయనకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవో శ్రీనివాస్, ఎనోచ్లో సభ్యులు కొర్సా జ్యోతి, ప్రేమ్ శ్రీదేవి, బీసీ సభ్యులు రత్నం రమాకాంత్, ఎస్సీ, ఎస్టీ సభ్యులు చింతిరాల రవి, కుమార్, మానే కమలలు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా పిసా గ్రామ సభలు




**బూర్గంపహాడ్,డిసెంబర్17 (ప్రజాజ్యోతి )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల పరిధిలోని కృష్ణసాగర్, మోరంపల్లి బంజర్, సోంపల్లి గ్రామ పంచాయతీలలో మంగళవారం నిర్వహించినటువంటి పీసా గ్రామ సభలు ప్రశాంతంగా ముగిశాయి. సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రత్యేక ఉప కలెక్టర్ జె కార్తీక్ అధ్యక్షతన పీసా గ్రామసభలు నిర్వహించడం జరిగింది. సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కెనాల్స్ ప్యాకేజీ వన్ కాలువ నిర్మాణం గురించి పీసా చట్టం సెక్షన్ 4, భూసేకరణ చట్టం సెక్షన్ 41 ఎల్ ఏ యాక్ట్ 2013 ప్రకారం పీసా గ్రామ సభలు నిర్వహించి పిస కమిటీ అనుమతి తీసుకొనటానికి గ్రామసభలు నిర్వహించి సంబంధిత వ్యక్తుల నుండి అభిప్రాయాలు సేకరించడం జరిగిందనీ ప్రాజెక్టు ఉప కలెక్టర్ (ఎస్ డి సి) జే.కార్తిక్ అన్నారు. ప్రాజెక్టు నుండి పిల్ల కాలువలు తీసి సాగునీరు అందించే క్రమంలో కాలువలకు భూసేకరణ చేసి ప్రభుత్వ నుంచి వచ్చినటువంటి నష్టపరిహారాన్ని అందించడం జరుగుతుందన్నారు. కాలువలు తవ్వే క్రమంలో రైతుల భూమి నష్టం విలువ అంచనవేసి నష్టపరిహారం అందించడమే కాకుండా అడ్డువచ్చిన బోర్లకు, చెట్లకు సపరేటు ప్యాకేజీ చెల్లించడం జరుగుతుందన్నారు. అనంతరం పలువురు రైతులు మాట్లాడుతూ ఎకరం, అరెకరం భూములు ఉన్న రైతుల భూముల నుండి మధ్యలో రెండు భాగాలు చేస్తూ పంట కాలువ తీస్తే తమకి తీవ్ర నష్టం జరుగుతుందని అట్టి పొలానికి మొత్తం నష్టం చెల్లించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. తమ విలువైన భూములకు ఎక్కువ మోతాదులో నష్టం పరిహారం అందించే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. మరి కొంతమంది రైతుల నుండి కొన్ని సమస్యలను పరిగణంలో తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఈ శ్యాంబాబు, ఆర్ఐ నరసింహారావు, సర్వేరు సంజీవ్, మూడు గ్రామపంచాయతీ సెక్రటరీలు భవాని, నాగిరెడ్డి, వెంకటేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశాలతో బెండలంపాడు, కనిగిరి గుట్టల సందర్శనలో బృందాలు





**చంద్రుగొండ, డిసెంబర్ 17(ప్రజాజ్యోతి ):**

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదేశానుసారం జిల్లాలో రైన్ వాటర్ టీం మరియు స్టూడియో పంచతంత్ర బృందాల మూడు రోజుల పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ గత పర్యటనలో బెండలంపాడు, కనిగిరి గుట్టల వ్యూ పాయింట్, కాకతీయుల సాంస్కృతి బాహ్య ప్రపంచానికి చాటి చెప్పి, పర్యాటక రంగం అభివృద్ధి పరిచే ఉద్దేశంతో కలెక్టర్ సూచన మేరకు చివరి రోజు మంగళవారం చంద్రుగొండ మండలం బెండలంపాడు, పాలకోయ లొద్ది నుండి దట్టమైన అటవీ ప్రాంతంలో ట్రెక్కింగ్ చేసుకుంటూ కాలినడకన ద్వారా ప్రకృతి అందాలను వీక్షించుకుంటూ 1884 (564 మీటర్ల)అడుగుల ఎత్తుకు చేరుకొని అక్కడ బల్ల పరుపుగా ఉన్న విశాలమైన ప్రదేశంలో ఉన్నటువంటి వీరభద్ర స్వామి దేవాలయమును సందర్శించారు. కాకతీయుల సాంస్కృతి మరియు సాంప్రదాయాలు ఉట్టిపడే విధంగా 13వ శతాబ్దంలో గుట్ట చుట్టూ నిర్మించిన 15 అడుగుల ఎత్తులో ఉన్న రాతిగోడ ను సభ్యులు పరిశీలించారు. కాకతీయులు త్రాగునీటికి ఉపయోగించే ఏడాది పొడవునా నీరు ఉండే కోనేరులో మంచినీరు త్రాగి పరిశీలించారు.కాకతీయులు స్నానానికి ఉపయోగించేటువంటి పసుపు బావి, ఆ కాలంలో ఉపయోగించినటువంటి రోలు, ఇసురు రాళ్లు, ఏనుగుల మోట బావి మరియు కాకతీయుల కాలంలో వాడినటువంటి వివిధ వస్తువులను పరిశీలించారు. అనంతరం గుట్టపైన ఉన్నటువంటి ఆహ్లాదకరమైన ఆ వాతావరణం వ్యూ పాయింట్ మరియు ప్రకృతి అందాలను కెమెరాలలో చిత్రీకరించారు.బెండలంపాడు గ్రామంలో సాగు చేస్తున్నటువంటి వెదురు ప్లాంటేషన్, అడవిని బృందాలు పరిశీలించాయి. అనంతరం బెండలంపురం అటవీ ప్రాంతంలో కొలువై ఉన్న పురాతన హస్తాల వీరస్వామి ఆలయంను సందర్శించి ఆలయ చరిత్ర మరియు అక్కడి గిరిజనుల సాంస్కృతి సాంప్రదాయాల గురించి అధికారులను తెలుసుకున్నారు. అనంతరం ములకలపల్లి మండలం నాయకుల పోడు గ్రామంలో మాస్క్ తయారీ కేంద్రంను బృంద సభ్యులు పరిశీలించి మాస్క్ తయారీ ప్రక్రియను చిత్రీకరించారు.అనంతరం రైన్ వాటర్ ప్రాజెక్ట్ ఫౌండర్ సీఈవో కల్పన రమేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ గారి ఆదేశాలతో జిల్లాలో మూడు రోజుల నేటితో ముగిసిందన్నారు. కాకతీయుల కాలంలో నిర్మించినటువంటి కట్టడాలు,కాకతీయులు వాడినవస్తువులను బెండలంపాడు ప్రకృతి అందాలు ఎంతో ఆనందాన్నిచ్చాయన్నారు.

## క్రాస్ కంట్రీ కార్యక్రమాన్ని ప్రారంభించిన కొత్వాల

### విజేతలకు బహుమతి అందించిన కమాండర్ ఎస్పీ శివ ప్రసాద్ రెడ్డి



**పాల్వంచ(రూరల్ ),డిసెంబర్17(ప్రజాజ్యోతి ):**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ, చింతల చెరువు కట్టపై క్రాస్ కంట్రీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ కార్యక్రమంలో భాగంగా సీఎం కప్ 10కె, 8కె రన్ లో ఒలంపిక్ జెండా ఊపుతూ కార్యక్రమాన్ని మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని కోరారు, కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులను చదువులోనే కాక,క్రీడల్లో కూడా రాణించాలని గ్రామీణ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు వన్నె తేవాలని తెలిపారు,ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన అరవ బెటాలియన్ కమాండర్ ఎస్పీ శివప్రసాద్ రెడ్డి క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడల ద్వారా ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవచ్చు అని తెలిపారు,అనంతరం విజేతలకు బహుమతులు అందించారు, ఈ కార్యక్రమంలో పరంధామరెడ్డి ,జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి.యుగంధర్ రెడ్డి,సెక్రటరీ రాజేంద్రప్రసాద్ వైస్ ప్రెసిడెంట్ వై.వెంకటేశ్వర్లు,బిఎన్.రమేష్,చైర్మన్ :మహీధర్,అథ్లెటిక్స్ చిఎఫ్ కోచ్ పి .నాగేందర్, కోచ్ గిరిప్రసాద్, ఇందు, అక్బర్, వెంకట్ ,నాగరాజు క్రీడలు అసోసియేషన్ సభ్యులు,వివిధ పాఠశాల పి ఈ టి లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్.ఆర్ నేత్రాలయ ఆధ్వర్యంలో ఉచిత వైద్య



**పాల్వంచ(రూరల్ ),డిసెంబర్ 17(ప్రజాజ్యోతి ):**

ఆర్.ఆర్ నేత్రాలయ ఆధ్వర్యంలో బంద్రుగొండలో ఉచిత వైద్య శిబిరం,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం బంద్రుగొండ గ్రామంలో పాల్వంచ ఆర్ ఆర్ నేత్రాలయ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించడం జరిగింది,బంద్రుగొండ యూత్ కమిటీ వారు పూర్తిగా సహకరించి వైద్య శిబిరాన్ని విజయవంతం చేసినారు. ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహించిన ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరానికి బంద్రుగొండ గ్రామంలో కంటి సమస్యలు ఉన్న వారందరూ వచ్చి కంటి పరీక్షలు చేయించుకున్నారు,ఈ కార్యక్రమంలో బంద్రుగొండ గ్రామ పెద్దలు: కంటే సీతారామయ్య,కంటే భద్రయ్య (తమ్మయ్య ),యూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## ప్రతిభను వెలికితీసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తున్నది-కొత్వాల



**పాల్వంచ,డిసెంబర్17(ప్రజాజ్యోతి ):**

కొత్తగూడెంలో క్రీడలను ప్రారంభించిన కొత్వాల,క్రీడాకారుల్లో వున్న ప్రతిభను వెలికితీసేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తున్నదని రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్,చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు,రాష్ట్రవ్యాప్తంగా సిఎం కప్ క్రీడల నిర్వహణలో భాగంగా కొత్తగూడెం రామచంద్ర కళాశాల ఆవరణలో మంగళవారం జరిగిన వాలీబాల్, మహిళల వాలీబాల్,చెస్ వంటి క్రీడలను కొత్వాల ప్రారంభించారు,ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా క్రీడాకారుల్లో వున్న ప్రతిభను వెలికితీసేలా క్రీడలు నిర్వహించడం శుభపరిణామం అని అన్నారు,నేటి యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలని, అంతర్జాతీయంగా ఎదిగి తమ సత్తా చాటాలన్నారు,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రత్యేక క్రీడా యూనివర్సిటీ ఏర్పాటు చేయనున్నారని కొత్వాల అన్నారు,ఈ కార్యక్రమాల్లో జిల్లా స్పోర్ట్స్ అధికారి న్.పరంధామరెడ్డి, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జి.యుగంధర్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ వై వెంకటేశ్వర్లు,సెక్రటరీ రాజేంద్రప్రసాద్,స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ నరేష్,పిటిలు వెంకటనారాయణ,తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఈనెల చివరిలోపు పూర్తి చేయాలి



**పాల్వంచ(రూరల్ ),డిసెంబర్ 17(ప్రజాజ్యోతి ):**

ఇందిరమ్మ ఇండ్ల సర్వే ఈనెల చివరిలోపు పూర్తి చేయాలని జిల్లా ముఖ్యకార్య నిర్వహణాధికారిని (జ్పి- సీఈఓ ) బి. నాగలక్ష్మి గారు సూచించారు,ఈరోజు పాల్వంచ మండలంలోని పునుకుల, కోడిపుంజుల వాగు,కిన్నెరసాని గ్రామపంచాయతీలలో జరుగుతున్న సర్వే ను పరిశీలించడం జరిగింది, కార్యదర్శులు ప్రజా పాలనలో దరఖాస్తు చేసిన వారి లిస్టు దగ్గర పెట్టుకుని ప్రతి ఇంటికి వెళ్లి పూర్తిస్థాయిలో సర్వే చేయాలని సూచించారు,అనంతరం నర్సరీలు పరిశీలించి కలెక్టర్ గారు సూచించిన ప్రకారం విత్తనాలు ఉండాలని, ఈత,తాటి మొక్కలను లోకల్ గా సేకరించి నాటాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బొగ్గ నారాయణ,,ఏపీవో పోరండ్ల రంగా కార్యదర్శులు శ్రీనివాస్, బాబురావు,క్షేత్ర సహాయకులు సామ్రాజ్యం తదితరులు పాల్గొనడం జరిగింది.

## భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం



**భద్రాచలం, డిసెంబర్ 17(ప్రజాజ్యోతి ):**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో మంగళవారం సీతారాములకు అర్చకులు నిత్యకల్యాణం నిర్వహించారు. తెల్లవారుజామున స్వామివారికి సుప్రభాతసేవ, ఆరాధన, ఆరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు నిర్వహించారు. గాలిగోపురానికి అభిముఖంగా ఉన్న ఆంజనేయస్వామివారికి ఉదయం పంచామృతాభిషేకం చేసి తమలపాకులు, సింధూరంతో పూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణ మూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు కల్యాణంలో పాల్గొన్న జంటలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

## ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాల్లో సోలార్ యూనిట్లు

### మహిళా సంఘాల భాగస్వామ్యులు చేసి ఆర్థిక స్వాలంబన కల్పిస్తాం

**జూలూరుపాడు,డిసెంబర్17(ప్రజాజ్యోతి )**

మండల పరిధిలోని సూరారం మూన్య తండాలలో ఉన్న ఆర్ఓఎఫ్ఆర్ పట్టా భూములను మంగళవారం రెవిన్యూ విద్యుత్ శాఖ రెవెన్యూ ఫారెస్ట్ వివిధ శాఖ అధికారులు పరిశీలించారు ఈ సందర్భంగా అటవీ రేంజ్ అధికారి ప్రసాదరావు మాట్లాడుతూ ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు కోటిన్నర రూపాయలతో విద్యుత్ సోలార్ ప్లాంట్ లను ఏర్పాటు చేస్తున్నామని 10% మహిళా సంఘాల భరిస్తే 90 శాతం ప్రభుత్వం భరిస్తుందని తద్వారా సోలార్ యూనిట్ల ను స్వయం సహాయక సంఘాలకు స్వాధీన పరుస్తామని తద్వారా మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు దోహదం చేస్తాయని అన్నారు. యూనిట్ ధర ₹ 30 పైసలకు చెల్లించి ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని సోలార్ విద్యుత్తును జూలూరుపాడు మండలంలో ఉన్న మూడు సబ్ స్టేషన్ లకు అనుసంధానం చేస్తామని అన్నారు.



# కార్పొరేషన్ ఏర్పాటు ప్రక్రియ వేగవంతం చేయాలి

### అసెంబ్లీ సమావేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని

**లక్ష్మీదేవిపల్లి / డిసెంబర్ 17, (ప్రజాజ్యోతి ):**

కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలు, పరిసర గ్రామాలను కలుపుతూ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదలపై ప్రభుత్వం సత్వర చర్యలు చేపట్టేవిదంగా చర్యలు తీసుకోవాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు స్పీకరును కోరారు. మంగళవారం జరిగిన అసెబ్లీ సమావేశాల్లో కూనంనేని మాట్లాడుతూ కొత్తగూడెం, పాల్వంచ, పరిసర గ్రామాలను కలుపుతూ కార్పొరేషన్ ఏర్పాటుపై 1/70 చట్టం అడ్డుగా ఉందని జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు. 1950 ప్రెసెడెంషియల్ ఆర్డరుపై గత పాలకులకు, అధికారులకు సరైన అవగాహన లేకపోవడం, ఆర్డర్ అర్ధంచేసుకోవడంలో లోపంవల్ల ఇబ్బందులు తలెత్తుతున్నాయని, అదేవిధంగా పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికల నిర్వహణకు



ఆటంకంగా మారిందన్నారు. ఇలాంటి సాంకేతిక లోపాలను అధిగమించి కార్పొరేషన్ ఏర్పాటు, పాల్వంచ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాల్సివుందన్నారు. పాల్వంచ కేటీపిఎస్ లలో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని త్వరితగతిన ప్రారంభించాలని కోరుతున్నానన్నారు. కార్పొరేషన్ ఏర్పాటు విషమై పలుమార్లు జిల్లా మంత్రుల సహాకారంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, కార్పొరేషన్ ఏర్పాటుతో పారిశ్రామిక ప్రాంతాలైన కొత్తగూడెం, పాల్వంచ పట్టణాలతోపాటు పరిసర గ్రామాలు మరింత అభివృద్ధి సాధించేందుకు దోహదపడుతుందన్నారు.

## ముగిసిన బాస్కెట్ బాల్ జిల్లా జట్ల ఎంపికలు

**కొత్తగూడెం /డిసెంబర్17, (ప్రజాజ్యోతి ):**



రాష్ట్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సీఎం కప్ 2024 పోటీలలో భాగంగా జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ఆదేశాలతో జిల్లా యువజన క్రీడల అధికారి పరందామ రెడ్డి అధ్యక్షతన సీనియర్ బాస్కెట్ బాల్ క్రీడాకారులు జాన్సన్ డేవిడ్ (బాబు) మనీ నాయుడు ఆధ్వర్యంలో కొత్తగూడెం ప్రగతి మైదానంలో జిల్లా బాస్కెట్ బాల్ పోటీలు నిర్వహించారు. సీఎం కప్ 2024 రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీలో పాల్గొనే జిల్లా బాస్కెట్ బాల్ పురుషులు, స్త్రీల జట్లను ఎంపికలు చేసినట్లు తెలిపారు. ఈ జిల్లా పోటీలకు గాను జిల్లా నలుమూలల నుండి సుమారు 120 బాస్కెట్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు. వీరిలో నుండి అత్యద్భుతమైన ఆటను ప్రదర్శించిన క్రీడాకారులను ఎంపిక చేసి ఈనెల 27 నుండి 30 వరకు హైదరాబాదులో నిర్వహించు రాష్ట్రస్థాయి సీఎం కప్ 2024 పోటీలకు పంపించనున్నట్లు జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పరందామ రెడ్డి తెలిపారు. ఈ పోటీలో భాగంగా డివైఎస్ఓ ఆఫీస్ స్టాఫ్ తిరుమల రావు, లక్ష్మణ్, సీనియర్ బాస్కెట్ బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

## పిఆర్టియు టిఎస్ సంఘంలో టీపీటీఎఫ్ నాయకులు చేరిక




**టేకులపల్లి, డిసెంబర్17, ప్రజాజ్యోతి:**

మూడు దశాబ్దాల కాలంగా టిపిటిఎఫ్ సంఘంలో పని చేసిన టిపిటిఎఫ్ నాయకులు ఎం.వెంకట రామయ్య హెచ్ఎం, జిపిఎస్ (టిడబ్ల్యూ) ఒడ్డుగూడెం టేకులపల్లి మండలం మంగళవారం పిఆర్టియుటిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు టి.రవీందర్ చేతుల మీదుగా పిఆర్టియు టిఎస్ సంఘంలో చేరడం జరిగింది. ఉపాధ్యాయ సమస్యలపై నిత్యం కృషి చేసే సంఘంలో కలిసిపోవడం ఆనందంగా ఉందని భవిష్యత్ లో పిఆర్టియు టీఎస్ సంఘం యొక్క కార్యకలాపాలకి నా వంతుగా కృషి చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టీఎస్ టేకులపల్లి మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి జి.మోతిలాల్, బీ .రమేష్ బాబు, మండల ఉపాధ్యక్షులు ఎం.రమణ, మండల నాయకులు డి.పన్నాలాల్ పాల్గొన్నారు.

## త్రి ఇంక్లైన్ చర్చిలో రగ్గులు వితరణ



**కొత్తగూడెం / డిసెంబర్ 17, (ప్రజాజ్యోతి ):**

త్రి ఇంక్లైన్ చర్చిలో మంగళవారం చెన్నేల్లి రమేష్ ఆధ్వర్యంలో బీదవారికి రగ్గులు వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సింగరేణి కాలరీస్ ఎస్సి/ఎస్టి ఉద్యోగస్తుల వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అంతోటి నాగేశ్వరావు హాజరయ్యారు. అనంతరం ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి మనిషి బీదవారికి సహాయం చేయాలి అని తెలిపారు. యేసుక్రీస్తు చెప్పిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలన్నారు. రగ్గులు వితరణ చేసిన చెన్నేల్లి రమేష్ కు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ డివైజిఎం పాస్టర్ దేవదానం, చర్చి పాస్టర్ రవిబాబు, సంఘ సభ్యులు సొత్తు విజయ్, Ch బాబురావు, సిహెచ్. విఠల్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బి యస్ పి సోషల్ మీడియా ఇన్ ఛార్జిగా కేశవరావు

**భద్రాచలం టౌన్, డిసెంబర్ 17(ప్రజాజ్యోతి )**

భద్రాచలం పట్టణ కేంద్రంలోని బి యస్ పి కార్యాలయంలో మంగళవారం నియోజకవర్గస్థాయి సోషల్ మీడియా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గం సోషల్ మీడియా ఇన్చార్జిగా వాజేడు మండలం గణపురం గ్రామానికి చెందిన జనగాం కేశవరావును నియమించడం జరిగింది. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ నాపై నమ్మకం తో పార్టీ నాకు ఈ బాధ్యత అప్పగించినందుకు బహుజన జాతి అభివృద్ధికి, అణగారిన వర్గాల ప్రజలకు రాజకీయ అధికారం సాధన కోసం జరిగే ఉద్యమాని సోషల్ మీడియా ద్వారా నియోజకవర్గ ప్రజలకు చేరవేసి పార్టీని ముందుకు తీసుకుపోడానికి కృషిచేస్తా అని అన్నారు.



## రాష్ట్రస్థాయి డాన్స్ పోటీలకు ఇల్లందు కూచిపూడి కళాకారుని ఎంపిక




**ఇల్లందు, డిసెంబర్ 17, ప్రజాజ్యోతి:**

రాష్ట్రస్థాయి డాన్స్ పోటీల్లో తృతీయ స్థానం సాధించి మార్చిలో జరగబోయే ఇంటర్నేషనల్ డాన్స్ కాంపిటీషన్ కు ఇల్లందు కూచిపూడి కళాకారుని తేజస్విని ఎంపికైనట్లు డ్యాన్స్ మాస్టర్ కడారి వెంకటేష్ తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ కొత్తగూడెంలో జరిగిన రాష్ట్ర స్థాయి డాన్స్ పోటీలలో ఇల్లందు పట్టణానికి చెందిన 22వ వార్డు కౌన్సిలర్ అంకపాక నవీన్ కుమార్ కుమార్తె అంకపాక తేజస్విని రాష్ట్ర స్థాయి డాన్స్ పోటీల్లో కూచిపూడి విభాగంలో తృతీయ బహుమతి లభించడం జరిగిందన్నారు. వచ్చే సంవత్సరం మార్చిలో మలేషియా, సింగపూర్ లలో జరగబోయే ఇంటర్నేషనల్ డాన్స్ పోటీలకు ఎంపిక కావడం జరిగిందని పేర్కొన్నారు. ఇల్లందు కూచిపూడి డాన్స్ మాస్టర్ రాము శిక్షణలో శిక్షణ తీసుకుంటూ కొత్తగూడెంలో జరిగిన రాష్ట్ర స్థాయి డాన్స్ పోటీల్లో కూచిపూడి విభాగంలో తృతీయ బహుమతి సాధించి మలేషియా, సింగపూర్ లో జరగబోయే ఇంటర్నేషనల్ పోటీలకు ఎంపిక అవ్వడం సంతోషకరమని తెలిపారు. ఇంటర్నేషనల్ డాన్స్ కాంపిటీషన్ కు ఎన్నికైనందుకు పలువురు చిన్నారి తేజస్వినిని అభినందించారు.

## డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని డిఎంహెచ్ఓ కి వినతి



**జూలూరుపాడు, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి )**

మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ గా ఏర్పాటు చేసి అందులో డయాలసిస్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్ కు భారతీయ గోర్ బంజారా పోరాట సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్, బహుజన సమాజ్ పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షులు తంబర్ల నరసరావులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో ఉన్న మారుమూల గ్రామాలైన బేతాళ్ళపాడు, గురువాగతండా, అనంతరం, పడమటి నరసాపురం, తోపాటుగా మిగతా గ్రామాలలో కూడా డయాలసిస్ పేషెంట్లు ఉన్నారని వారు డయాలసిస్ చేయించుకునేందుకు జిల్లా కేంద్రమైన కొత్తగూడెం వెళ్లాల్సి వెళ్లాల్సి వస్తుందని, అక్కడికి వెళితే బెడ్లు కొరతతో సరైన సాయి మా ఆయనకి వైద్యం అందట్లేదన్నారు. దీంతో అనేకమంది ప్రాణాల కోల్పోవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో తక్షణమే కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను ఏర్పాటు చేయడంతో పాటు అందులోనే డయాలసిస్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని వారు డిఎం హెచ్వో ని కోరారు.

## కాంగ్రెస్ సర్కార్ హామీలు వెంటనే అమలుచేయాలి.

### –సీపీఎం డిమాండ్

**బూర్గంపహాడ్, డిసెంబర్ 17 (ప్రజా జ్యోతి ):**

తెలంగాణ ప్రజలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కార్ ఎన్నికల వాగ్దానాల్లో భాగంగా ఇచ్చిన హామీ వెంటనే అమలుచేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎంబీనర్సారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సారపాక పార్టీ కార్యాలయంలో పాపినేని సరోజిని అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహిళలకు ఉచిత బస్సు తప్ప బస్సులను పెంచలేదని దీంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారని, జుట్టు జుట్టు పట్టుకుని కొట్టుకునే పరిస్థితులు ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. ప్రతి మహిళకు ఇస్తానన్న రూ.2500 అమలుకాలేదని, ఉపాది కార్మికులకు రూ.12వేలు, తులం బంగారం కాలు రైతులకు రూ.12 వేలు అసలు అమలుకాలేదని, రూ.2లక్షల రుణమాఫీ పూర్తిచేయలేదన మండిపడ్డారు. పిండర్లు.. వికలాంగులకు రూ.8వేలు, వితంతువులు, వృద్ధులకు రూ.4వేలు హామీ ఏమైందని, నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని ఇలా ప్రతి హామీని వెంటనే ప్రభుత్వం అమలుచేయకపోతే సీపీఎం ఆధ్యర్యంలో దశలవారీ పోరాబాలు చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, మండల కమిటీసభ్యులు బయ్యారాము పొండవుల రామనాథం, ఎస్సీ అబిదా, గుంటక కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

